# ప్రజాజ్యోతి

నిజామాబాద్ కామారెడ్డి

గురువారం | 13 | మార్చి | 2025 | పేజీలు: 3


## కామారెడ్డి ఆర్డిఓగా వీణ

కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి మార్చి 12 కామారెడ్డి ఆర్డీఓగా వీణ బుధవారం విధుల్లో చేరుకొని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పూల బొకే ను అందించారు.



# ప్రతి ఒక్కరూ ఎయిడ్స్‌పై అవగాహన కలిగి ఉండాలి

### రవికుమార్ గారు డిప్యూటీ డైరెక్టర్ ఐ ఈ సి విభాగం తెలంగాణ స్టేట్ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ




**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి మార్చి 12.** తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ మరియు మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అంగన్వాడి టీచర్లకు కళాభారతి ఆడిటోరియం లో ఏర్పాటుచేసిన ఒక్కరోజు శిక్షణ కార్యక్రమంలో రవికుమార్ మాట్లాడుతూ హెచ్ఐవి ఎయిడ్స్ నివారణలో అంగడి వాడి వర్కర్ పాత్ర కీలకమని అలాగే ప్రతి గర్భిణీ స్త్రీ కి హెచ్ఐవి / సిఫిలిస్ పరీక్షలు జరిగేటట్టు చూడాలని ముందు హెచ్ఐవి పరీక్ష చేయడం వలన తల్లి నుండి బిడ్డకు రాకుండా నివారించే అవకాశం ఉన్నందున ప్రతి ఒక్క గర్భిణీ స్త్రీకి చూడాలని అని





# విద్యుత్ సమస్యల పరిష్కారానికే పొలం బాట

### డిఈఈ విజయ సారథి

**నాగిరెడ్డిపేట్,మార్చి12(ప్రజాజ్యోతి):** విద్యుత్ ప్రమాదాల పట్ల పాటించాల్సిన జాగ్రత్త తెలియజేయడంతో పాటు రైతులు ఎదుర్కొంటున్న విద్యుత్ సమస్యలను పరిష్కరించేందుకే పొలం బాట కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు డిఈఈ విజయ సారథి తెలిపారు.బుధవారం నాగిరెడ్డిపేట మండలంలోని మాల్తుమ్మెద గ్రామంలో పొలం బాట కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు తమ మోటార్లకు కెపాసిటర్లను అమర్చుకోవాలని డిఈఈ విజయ సారథి సూచించారు. కెపాసిటర్లు అమర్చుకోవడం వలన మోటార్లు కాలిపోకుండా, విద్యుత్ నియంతకులపై భారం పడకుండా ఉంటుందని, వోల్టేజ్ సమస్య లేకుండా మెరుగవుతుందని రైతులకు విద్యుత్ సమస్య తో రైతులు ఇబ్బంది పడకుండా కెపాసిటర్లు చూస్తాయని ఆయన తెలిపారు.అలాగే మండలంలోని విద్యుత్ నియంత్రికలు చోరీకి గురవుతున్నాయని గత రెండు రోజుల క్రితం ధర్మారెడ్డి,గోపాల్ పెట్ గ్రామంలో చోరీకి గురయ్యాయని మంగళవారం పోచారం గ్రామంలో రెండు 25 కేవీ నియంత్రికలు చోరీకి గురయ్యారని కావున మండలంలోని ఆయా గ్రామాల రైతులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఏడిఈ నాగేందర్ రెడ్డి,ఏఈ నాగరాజ్, లైన్ ఇన్స్పెక్టర్ సురేందర్,నురియా, విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఎల్ఆర్ఎస్ ప్రక్రియను సద్వినియోగం చేసుకోవాలి



### ఎంపీడీఓ ప్రభాకర్ చారీ

**నాగిరెడ్డిపేట్,మార్చి12(ప్రజాజ్యోతి):** మండలంలోని ఆయా గ్రామాల్లోని ప్రజలు ప్రభుత్వం కల్పించిన ఎల్ఆర్ఎస్ ప్రక్రియను సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీఓ ప్రభాకర్ చారీ తెలిపారు.బుధవారం మండల కేంద్రంలోని గోపాల్ పెట్ గ్రామ పంచాయితీలో ఫ్లెక్సీని ఏర్పాటు చేశారు.ఎల్ఆర్ఎస్ ను సద్వినియోగం చేసుకొని 25% రాయితీ పొందాలని,ఈ అవకాశం మార్చి 31 వరకు ..మిగతా 2లో




# గాంధారి పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన జిల్లా ఎస్పీ

**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి మార్చి 12.** కామారెడ్డి జిల్లా గాంధారి నూతన పదవి బాధ్యతలు చేపట్టిన కామారెడ్డి జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర గాంధారి పోలీస్ స్టేషన్ ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగింది. అలాగే పోలీస్ స్టేషన్ లోని రికార్డులను పరిశీలించారు ఎస్పీ మాట్లాడుతూ పెండింగ్ కేసులను త్వరగా పూర్తి చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి డిఎస్పీ శ్రీనివాసులు,సదాశివ నగర్ సిఐ సంతోష్,ఎస్సై ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థిని చితక బాదిన ఉపాధ్యాయుడు





## తలకు, చేతికి తీవ్ర గాయాలు

**భీంగల్ మార్చి 12 ప్రజాజ్యోతి** క్లాస్ లో అల్లరి చేస్తున్నాడని అగ్రహానికి లోనైన ఉపాధ్యాయుడు అదుపు తప్పాడు. నిగ్రహం కోల్పోయిన అతను విద్యార్థిని  విచక్షణ రహితంగా చితక బాదాడు. భీంగల్ మండలం పల్లికొండ ఉన్నత పాఠశాల లో బుధవారం జరిగింది.  గ్రామస్తులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి లోకాయి నవీన్, మౌనిక కుమారుడు లోకాయి రిషి సెవెన్త్ క్లాస్ చదువుతున్నాడు. పాఠశాల లో ఫీజికల్ సైన్స్ చెబుతున్న ఉపాధ్యాయుడు భూమేశ్వర్ తన క్లాస్ లో అల్లరి చేస్తున్నాడని రిషిని తీవ్రంగా కొట్టాడు. తీవ్ర గాయల పాలైన విద్యార్థి ఇంటికి వెల్లి తల్లి, తండ్రులకు విషయం చెప్పడంతో గాయలపాలైన రిషి ని భీంగల్ లోని ప్రైవేట్ ఆసుపత్రి కి తరలించి చికిత్స చేయిస్తున్నారు.సంఘటనకు  సంబంధించిన పూర్తి వివరాలు రావలసి ఉంది.  స్టూడెంట్ రిషి ని అల్లరి చేస్తున్నాడనే కారణంతో తీవ్రంగా గాయపరిచిన టీచర్ పై కఠిన చర్యలు తీసుకోవాలని ఎన్ఎస్యూఐ జిల్లా వైస్ ప్రెసిడెంట్ రెహమాన్ డిమాండ్ చేశారు. నేడు పాఠశాల లో ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

# ఫర్టిలైజర్ల ఎదుట రైతుల ఆందోళన



## నకిలీ విత్తనాలతో నిండా మునిగిన రైతులు

**భీంగల్, మార్చి 12 ప్రజాజ్యోతి** మండలంలోని గోన్ గొప్పుల గ్రామానికి చెందిన రైతులు స్థానికంగా ఉన్న ఫర్టిలైజర్ దుకాణాల ఎదుట ఆందోళన చేశారు. ఫర్టిలైజర్ యజమానులు రైతులకు ఇచ్చిన విత్తనాలు  సమయం మించిపోతున్నా మొలక రావడం లేదన్నారు. 120 నుండి 130 రోజుల్లో రావలసిన మొలక ( గింజ ) దాటి పోతున్నా రావడం లేదని కేవలం వరి పైరు పచ్చగానే ఉంటుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఫర్టిలైజర్ యజమానులు శ్రీరామ, కావేరి కంపనీ పేరిట కూనరం రకం వరి విత్తనాలు స్థానిక రైతులకు విక్రయించడం జరిగిందన్నారు. వీటిని కొనుగోలు చేసిన రైతులు పంట చేతికి వచ్చే సమయం దాటిపోతున్నా ఎలాంటి మొలక ( విత్తు ) కూడ రాక పోవడం తో నష్టపోయినట్టు గుర్తించారు. నకిలీ విత్తనాలు అంటగట్టి రైతులను నష్ట పోయేలా చేసిన ఫర్టిలైజర్ షాప్స్ యజమానులు, కంపనీ లపై కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. గ్రామానికి చెందిన సుమారు వందమంది రైతులు ఆందోళన లో పాల్గొని, కావేరి, శ్రీరామ సీడ్స్ కాలి బ్యాగ్ లను ప్రదర్శించారు. నట్టేటా మునిగిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.



## పదో తరగతి విద్యార్థులకు వీడ్కోలు

**నాగిరెడ్డిపేట్,మార్చి12(ప్రజాజ్యోతి):** నాగిరెడ్డిపేట్ మండలంలోని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల ఆత్మకూర్ లో పదో తరగతి విద్యార్థులకు 9వ తరగతి విద్యార్థులు ఆత్మీయ వీడ్కోలు సభను బుధవారం ఘనంగా నిర్వహించారు.ఈ సమావేశంలో విద్యార్థిని విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నా రు.అనంతరం విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు విద్యార్థులు చేసిన నృత్యాలు,ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎండి జబీనా ఉపాధ్యాయులు శ్రీనివాస్,విద్యాధర్, మల్లేశం,శివప్రసాద్, సునంద్,సురేఖ, అనిత, సంతోష్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఫోన్ పోగొట్టుకున్న వారికి ఫోన్ అప్పగింత

**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి, మాచారెడ్డి** మాచారెడ్డి పోలీస్ స్టేషన్ లో బుధవారం ఎస్సై అనిల్ కుమార్ ఫోన్ పోగొట్టుకున్న బాధితుడికి ఫోన్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సి ఈఐఆర్ యాప్ ద్వారా ఫిర్యాదుదారుడు అయినా  పల్వాంచ మండలం భవాని పేట గ్రామానికి చెందిన మంద నారాయణ అనే వ్యక్తి ఫోన్ను అతనికి అప్పగించడం జరిగిందన్నారు.




# ఎడ్ల బండ్ల ప్రదర్శనకు రహదారి పరిశీలన

**నాగిరెడ్డిపేట్,మార్చి12(ప్రజాజ్యోతి):** నాగిరెడ్డిపేట్ మండల కేంద్రంలో ఉగాది పండుగ సందర్భంగా నిర్వహించే నల్ల పోచమ్మ జాతరకు ఎడ్ల బండ్లు వెళ్లే రహదారిని బుధవారం ఎస్సై మల్లారెడ్డి పరిశీలించారు.ఈ సందర్భంగా మండల కేంద్రంలో జరుగుతున్న జాతీయ రహదారి విస్తరణ పనులో భాగంగా రహదారి వెంబడి డ్రైనేజి నిర్మాణం చేపట్టడంతో ఎడ్ల బండ్ల ప్రదర్శనను ఇబ్బంది ఉండడంతో  బస్టాండ్ ఆవరణలోస్థలాన్ని సందర్శించి పరిశీలించారు. ఎడ్ల బండ్ల ప్రదర్శనను ఎలా చేయాలో అనే అంశపై ఆలయ కమిటీ సభ్యులతో చర్చించారు.వారివెంట ఆలయ కమిటీ సభ్యులు నాయకులు ఉన్నారు.

